ఊరికో 100 ఇళ్లు!

(మూడవ పేజీ తరువాయి)

ఉత్సవాల్లోనే చేపట్టేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అధికార యంత్రాంగం లబ్ధిదారులకు పట్టాలను అందజేయనుంది.

రూ.3 లక్షల ఆర్థిక సాయం..

సొంత జాగాలున్న పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం 'గృహలక్ష్మి' పథకం కింద రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తొలి విడతలో 4 లక్షల మందికి రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. ఒక్కో నియోజకవర్గానికి 3 వేల ఇళ్ల చొప్పున 119 నియోజకవర్గాలకు ఇస్తారు. వీటితో పాటు 43 వేల ఇళ్లు రాష్ట్ర కోటాలో ఉంటాయి. రూ.12 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇళ్లను ఆ ఇంట్లోని గృహిణి పేరిటే మంజూరు చేస్తారు. ఈ లెక్కన మొదట విడతలో ఈ పథకం ద్వారా 3.50 లక్షల మందికిపై లబ్ధి పొందే అవకాశం ఉంది.

సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకునే స్థోమత లేనివారికి, అలాగే ఇల్లు కూలిపోయిన వారికి ఈ పథకం వర్తించనుంది.

లబ్ధిదారుల్లో చిగురిస్తున్న ఆశలు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వం అందించే రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని పొందాలని చూస్తున్నారు. అయితే, ఈ స్కీమ్‌కు ఎలాంటి నిబంధనలు ఉంటాయన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ప్రభుత్వ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు ఒకటి, రెండు రోజుల్లోనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు వెలువడనున్నాయి. ఏ ఏ అంశాలను ప్రతిపాదికన తీసుకుంటారు? ఇంటి నిర్మాణానికి కనిష్ఠంగా ఎన్ని గజాల స్థలం ఉండాలి..? తెల్ల రేషన్ కార్డు తప్ప నిసరి చేస్తారా..? వంటి ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

'డబుల్' ఇళ్లకు దరఖాస్తులు ట్రిపుల్!

డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రాష్ట్రవ్యాప్తంగా 12,61,736 దరఖాస్తులు వచ్చాయి. ఒక్క హైద రాబాద్ పరిధిలోనే సుమారు 7 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు దరఖాస్తులు తీసుకోవడాన్ని నిలిపి వేశారు. కానీ, ఇంకా ఎంతో మంది దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఒకవేళ, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న దాదాపు 13 లక్షల మందికి డబుల్ ఇళ్లు నిర్మించాలంటే దాదాపు రూ.వేల కోట్లు అవసరం. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ఎనిమిదిన్నరేళ్లలో దాదాపు మూడు లక్షల ఇళ్లనే మంజూరు చేసింది. గ్రామ స్థాయిలో 1,20,598, పట్టణ స్థాయిలో 1,70,459 కలిపి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 2,91,057 ఇళ్లను మంజూరు చేసింది. వీటిలో ఇప్పటి వరకూ కేవలం 1.18 లక్షల ఇళ్ల నిర్మా ణం పూర్తి చేసింది. మరో 69 వేల ఇళ్లు 90శాతం నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. నిర్మాణం పూర్తయిన ప్పటికీ దాదాపు 60 వేలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని ఇప్పటి వరకూ ప్రారంభించలేదు. అయితే వాటన్నింటినీ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గందరగోళంగా మారిన దరఖాస్తుల పరిశీలన

లెక్కకు మించిన దరఖాస్తులు అందడంతో వారి పరిశీలన, ధ్రువీకరణ అధికార యంత్రాంగానికి సవాలుగా మారింది. ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు, వచ్చిన దరఖాస్తులకు ఏ మాత్రం పొంతన లేకుండా పోయింది. ఉదాహరణకు, నిజామాబాద్ జిల్లాలో మొత్తం 14,786 ఇళ్లు మంజూరు చేయగా, 93,275 దరఖాస్తులు అందాయి. జగిత్యాలలో 8,778 ఇళ్లు మంజూరు చేస్తే.. 42,857 దరఖాస్తులు, మహబూబ్‌నగర్ జిల్లాలో 7,596 ఇళ్లకు గాను.. 48,400, సిద్దిపేటకు 15,773 ఇళ్లను కేటాయిస్తే 38,652, భూపాలపల్లికి 3,882 ఇళ్లకు 22,000, సూర్యాపేట జిల్లాలో 5,614 ఇళ్లకు 15,204, మహబూబాబాద్‌లో 5,542 ఇళ్లకు 13,500, వికారాబాద్ జిల్లాలో 4,109 ఇళ్లకు 17,352, నిర్మల్‌లో 6,801 ఇళ్లకు 19,051, కరీంనగర్‌లో 6,586ఇళ్లకు 21,959 దరఖాస్తులు వచ్చాయి. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. దాంతో, నిర్మించిన ఇళ్లు కూడా పంపిణీకి నోచుకోవడం లేదు. దరఖాస్తుదారులు ఎక్కువగా ఉండడం, నిర్మించిన ఇళ్లు తక్కువగా ఉండడంతో వాటి పంపిణీకి అధికారులు సాహసించడం లేదు.

వచ్చేది మేమే!

(మూడవ పేజీ తరువాయి)

ఆహ్వానిస్తామన్నారు. ''మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు పెద్ద మనిషి. ఆయ నంటే గౌరవం ఉంది. కానీ బండి సంజయ్‌కు కోట్లు ముట్టి నాయని ఆధారాల్లేకుండా ఆరోపించడం కరెక్ట్ కాదన్నారు. నిజంగా నేను గ్రానైట్ వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుంటే ఆధా రాలు బయటపెట్టడండి. వాళ్లు లెక్కలెందుకు బయట పెట్టడం లేదు? అధికారంలో ఉన్నది బీఆర్ఎస్సే కదా... దమ్ముంటే చెప్పాలి'' అని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ''అమ్మ వారిమీద ప్రమాణం చేసి చెబు తున్నా... నేను గ్రానైట్ వాళ్ల దగ్గర డబ్బులు తీసుకోలేదు. నా జీవితం తెరిచిన పుస్తకం. నా బ్యాంకు ఖాతాలు కూడా చెక్ చేసుకోవచ్చు. అయినా 500 గ్రానైట్ సంస్థలున్నాయి. డబ్బులు తీసుకుంటే వాళ్లు చెప్పరా? ఆధారాలు చూపితే పక్కకు జరుగుతా... ముఖ్యమంత్రి కేసీఆర్ నామీద పెద్ద ఎత్తున ఇంటెలిజెన్స్‌ను పెట్టిండు. నన్ను బదనాం చేయా లని నా అకౌంట్లు మొత్తం చెక్ చేయించుకుండు. కానీ ఏమీ దొరకలేదు.. ఎందుకంటే నా జీవితం తెరిచిన పుస్తకం. ఆరోపణలు చేసే వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నా'' అని సంజయ్ పేర్కొన్నారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు?

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గమైనా సంతోషంగా ఉందా? అని నిలదీశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మళ్లిం చేందుకే ఈ జిమ్మిక్కు అని ధ్వజ మెత్తారు. రాష్ట్రపతితో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిం చా లంటూ కాంగ్రెస్ సహా విపక్షాలు చేసున్న వ్యాఖ్యలను కొట్టి పారేశారు. రాష్ట్ర పతిని ఓడిం చాలనుకున్నోళ్లే... ఆమెపై మొసలి కన్నీరు కారు స్తుండటం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ప్రతి పక్షాలు రాష్ట్రపతి మీద ఎన్నడూ లేన ంత ప్రేమను ఒలక బోస్తున్న య్. వాళ్ల తీరు ఎట్లుందం టె... కత్తి తీసుకుని కడుక్కున పొడు స్తరు? వాళ్లేవా మ్మో ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్ల డం లేదని అరుస్తరని ఎద్దేవా చే శారు. పార్ల మెం ట్‌కు కస్టో డియన్ లోక్ సభ స్పీ కర్. పార్ల మెంట్ భవ న ప్రారం భోత్స వం ఎవరి చేత చే యిం చాలనేది స్పీకర్ విచక్షణా ధికారం. స్పీ కర్ కోరిక మేరకు ప్ర ధా నిప్రారంభిస్తున్నారన్నారు.. అం దులో తప్పే ముందన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
ఎన్ఐటి నెం.09/2023-24/ఎఇడి/డివి/ఎన్ఐటి/169, తేది : 26.05.2023
కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్ & బి), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్ వారు 03 పనుల కొరకు టెండరు ఆహ్వానిస్తున్నారు. మొత్తం ఇసిమ: 1) రూ.6,53,000/-, 2) రూ. 10,34,730/-, 3) రూ.9,59,344/-. డౌన్‌లోడ్ ముగింపు: 09-06-2023 న మ.గం.2.00 లకు. బిడ్ తెరచు తేది: 09-06-2023 న మ.గం. 2.30ల తరువాత. ఇ-మెయిల్: ee_abd@yahoo.com. ఫోన్ నెం.: 040-29700814 / సెల్ నెం. 9440818113. తదుపరి వివరాల కొరకు https://www.tender.telangana.gov.in/ లో దర్శించండి.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్&బి), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
Ro No.509-DP/CL/Advt/1/2023-24, Dt. 26.05.2023

COROMANDEL AGRO PRODUCTS AND OILS LIMITED
Regd. Office : 12-B, Skylark Apartments, Basheerbagh, HYDERABAD - 500 029.
☎ 9849986021, 9291463506, E-mail: capol@capol.in, website : capol.in
CIN.NO-L15143TG1975PLC001967, GSTIN : 37AAACC7844H1ZJ, ECCNO: AAACC 7844 HXM 002
AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER /YEAR ENDED ON 31ST MARCH, 2023 (₹. In lakhs)

Particulars	Quarter Ended (Audited)		Year Ended (Audited)	
	31-03-2023	31-03-2022	31-03-2023	31-03-2022
Total income from operations	4,873.19	6,466.16	12,860.55	21,193.40
Net Profit / (Loss) from ordinary activities after tax	(33.07)	81.85	(196.05)	681.53
Net Profit / (Loss) for the period after tax (after Extra ordinary items)	(33.07)	81.85	(196.05)	681.53
Equity Share Capital	79.00	79.00	79.00	79.00
Reserves	-	-	2,241.73	2,437.77
Earnings Per Share (EPS) (of ₹ 10/- each)				
a) Basic & Diluted EPS before extraordinary items	(4.19)	10.36	(24.82)	86.27
b) Basic & Diluted EPS after extraordinary items	(4.19)	10.36	(24.82)	86.27

Note: The above is an extract of the detailed format of Standalone Audited financial results for the quarter and year ended filed with Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Standalone audited Results are available on the Stock Exchange Website i.e., www.bseindia.com as well as on the Website of the Company i.e., www.capol.in

Place : CHILAKALURIPETA
Dated : 26-05-2023
For Coromandel Agro Products and Oils Limited
Sd/- MEADEM SEKHAR
Whole Time Director & C.E.O. (Din No.02051004)

సాగర్ సిమెంట్స్ లిమిటెడ్
CIN: L26942TG1981PLC002887
నమోదిత కార్యాలయము: ఫ్లాట్ నెం.111, రోడ్డు నెం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033. ఫోన్ : 040-23351571,
ఇ-మెయిల్: info@sagarcements.in వెబ్‌సైట్ : www.sagarcements.in
సభ్యులకు ప్రకటన
ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా డాక్యుమెంట్లు అందజేయుట
తన సర్క్యులర్ నెం. 14/2020 తేది :08.04.2020, 17/2020 తేది:13.04.2020, 20/20 తేది :05.05.2020, 28/2020 తేది :17.08.2020, 02/2021 తేది :13.01.2021, 19/2021 తేది :08.12.2021, 21/2021 తేది :14.12.2021, 02/2022 తేది :05.05.2022 మరియు 10/2022 తేది :28.12.2022 ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఎ) కోవిడ్-19 పరిస్థితుల దృష్ట్యా క్యాలెండర్ సంవత్సరం 2022 సమయంలో వీడియో కాన్ఫరెన్సింగ్ ("వికె") లేదా ఇతర ఆడియో విజువల్ పద్ధతులు ("ఓఎవిఎం") ద్వారా వారి వార్షిక సర్వసభ్య సమావేశాలు (ఎజిఎం) నిర్వర్తించుటకు మరియు కంపెనీ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ / డిపాజిటరీలతో లేదా కంపెనీ వారితో నమోదు చేసుకొన్న ఇ-మెయిల్స్ ద్వారా మాత్రమే సభ్యులకు ఆర్థిక నివేదికలు (బోర్డు యొక్క నివేదిక, ఆడిటర్ల యొక్క నివేదిక లేదా దీనితో జతపర్చుటకు అవసరమైన ఇతర డాక్యుమెంట్లతో సహా) మరియు సాధారణ సమావేశముల యొక్క నోటీసులు పంపించుటకు కంపెనీలకు అనుమతిని ఇచ్చినది. ఇంకనూ సెబీ వారు సర్క్యులర్ నెం. (లు) ఎస్ఇబిఐ/ హెచ్ఓ/ సిఎఫ్‌డి/ సిఎండి/ 1/సిఐఆర్/పి/2020/79, తేది: 12 మే, 2020, ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/ సిఎండి2/సిఐఆర్/పి/2021/11, తేది: 15 జనవరి, 2021, ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/ సిఎండి2/సిఐఆర్/ పి/2022/62, తేది: 13 మే, 2022 మరియు ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్‌డి/పిఓడి2/పి/సిఐఆర్/2023/4, తేది: 5 జనవరి, 2023, ప్రకారం సభ్యులకు వార్షిక నివేదికల యొక్క హార్డ్ ప్రతులను అందజేయు అవసరాన్ని కూడా సడలించినది.
తదనుగుణంగా కంపెనీ అన్ని నోటీసులు మరియు సాధారణ సమావేశపు నోటీసులు (ఎజిఎంతో సహా) ఆర్థిక నివేదికలు, డైరెక్టర్ల యొక్క నివేదిక, ఆడిటర్ల యొక్క నివేదిక, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల వంటి డాక్యుమెంట్లు మరియు ఇతర సమాచారాన్ని కంపెనీల చట్టం 2013, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 మరియు ఇందుకు సంబంధించి జారీ చేయబడిన సంబంధిత రూల్స్ & సర్క్యులర్ల క్రింద నిర్దేశించిన విధంగా వారిచే తెలిపిన విధంగా గుర్తింపు ఇ-మెయిల్ చిరునామాల వద్ద ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా సభ్యులకు పంపిస్తుంది.
పైన తెలిపిన దాని దృష్ట్యా సభ్యులు దిగువ తెలిపిన పద్ధతిలో వారి ఇ-మెయిల్ చిరునామాలు, మొబైల్ నెం.లు. లేదా వాటిలో మార్పులు ఏమైనా ఉంటే మరియు పాన్ నమోదు చేసుకొనవలసినదిగా అభ్యర్థించదమైనది.
భౌతిక రూపంలో కలిగియున్న సభ్యులు : నమోదు చేయవలసి ఉన్న మీ ఫోలియో నెం. సూచిస్తూ సంతకం చేయబడిన అభ్యర్థన లేఖ మరియు ఇ-మెయిల్ ఐడి / మొబైల్ నెం. / పాన్ (స్వయం ధృవీకృత ప్రతి) (సంతకం చేయబడిన అభ్యర్థన లేఖ యొక్క స్కాన్ చేసిన ప్రతి) ని కంపెనీ యొక్క ఇ-మెయిల్ ఐడి info@sagarcements.in మరియు / లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్ మెస్సర్స్ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఇ-మెయిల్ ఐడి: einward.ris@kfintech.com నకు పంపించవలెను.
డిమాట్ రూపంలో ఉన్న సభ్యులు : సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపెలు) ద్వారా పై వివరాలు రిజిస్టర్ / అప్‌డేట్ (డిపెలచే చేయబడిన ఏదేని అటువంటి అప్‌డేషన్ ఆటోమేటిక్‌గా కంపెనీ తదుపరి రికార్డులలో మారుతుంది).
సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ తరపున మరియు కొరకు
సం/-
ఆర్.సౌందరరాజన్
కంపెనీ సెక్రటరీ
మెంబర్‌షిప్ నెం.: ఎఫ్4182
ప్రదేశం : హైదరాబాద్
తేది : 26 మే, 2023

కాంగ్రెస్‌కు అభ్యర్థులేరీ?

(మూడవ పేజీ తరువాయి)

హిమాచల్‌ప్రదేశ్ సీఎం వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి ఎంతోమంది తెలంగాణకు వలస వచ్చి బతుకుతున్నారని చెప్పారు. అట్లనే తెలంగాణలో నిరుద్యోగం లేదని కాంగ్రెస్ పార్టీలోనే పదవుల నిరుద్యోగం ఉందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం 1,32,899 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని.. 40, 50 సీట్లల్లో వాళ్లకి అసలు అభ్యర్థులే లేరన్నారు. 24 గంటల కరెంటు ఇస్తామని సీఎం కేసీఆర్ అంటే జానారెడ్డి చమత్కారం అన్నారని గుర్తు చేశారు. నల్లగొండ జిల్లాలో ఎగిరేది ముమ్మాటికి గులాబీ జెండానేనని 12కు 12 స్థానాలు గెలుస్తామన్నారు. అలాగే దశాబ్ది ఉత్సవాలు 21 రోజులపాటు అద్భుతంగా చేయాలని గులాబీ శ్రేణులకు మంత్రి హరీష్ రావు పిలుపునిచ్చారు.

ముసలి సింహాలు గర్జిస్తున్నాయి: మంత్రి జగదీష్ రెడ్డి

లేచి ఒక్క అడుగు కూడా సరిగ్గా వేయలేని ముసలి సింహాలు కూర్చుని గర్జిస్తున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు జానా రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్‌రెడ్డిల వల్లనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్, కరువు పెరిగాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగిందన్నారు. సీఎం కేసీఆర్ మొదటి నుంచి నమ్మి ఆచరించే సిద్ధాంతమే అభివృద్ధి అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ తండ్రిలా ఆలోచించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక ఆకలిచావులు, ఆత్మహత్యలు లేవన్నారు. అట్లనే డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో తినడానికి తిండి లేక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ గెలిచిందని చరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. నల్లగొండ జిల్లా కేసీఆర్ ఖిల్లాగా మారిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే భాస్కర్ రావు ప్రతి నిమిషం తపిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు నోముల భగత్, కంచర్ల భూపాల్ రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, రవీందర్ నాయక్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఔటర్‌స్కాం పెద్దది!

(మూడవ పేజీ తరువాయి)

ముగుస్తుంది. కానీ 30 ఏళ్లకు లీజుకు ఇవ్వడంలో ఆంతర్యమేమిటీ..? టెండర్ దక్కించుకున్న సంస్థ టెండర్ మొత్తం విలువలో 10శాతాన్ని 30 రోజుల్లోగా, మిగతా 90శాతాన్ని 120 రోజుల్లోగా చెల్లించాల్సిన నిబంధనలు మార్చారా..? నేను బయటపెట్టిన కన్సెషన్ అగ్రిమెంట్ నిజమా కాదా..? చెప్పాల్సిన బాధ్యత అరవింద్ కుమార్, సోమేశ్ కుమార్‌పై ఉంది'' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపొందించినప్పుడు మొదట్లో నిబంధనలు కఠినతరంగా ఉంటే.. బీఆర్ఎస్ నాయకురాలు కవిత వెళ్లి లాబీయింగ్ చేసి సౌత్ గ్రూపునకు అనుకూలంగా నిబంధనలు మార్చేలా చేశారని, ఆ వ్యవహారంలో 100 కోట్ల రూపాయలు లంచంగా ఇచ్చారనే అభియోగంతో అరెస్టులు జరిగాయన్నారు. మరి లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టులను రూ.7 వేల కోట్లకే అప్పగిస్తే చర్యలెందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో ఇంత పెద్ద స్కాం జరుగుతుంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ దాడులు ఎందుకు నిర్వహించడం లేదన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఫిర్యాదును బండి, కిషన్‌రెడ్డి నమ్ముతున్నారా లేదా స్పష్టం చేయాలన్నారు. ఓఆర్ఆర్ టెండర్‌పై న్యాయపోరాటం చేస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు.

బీజేపీ- బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు

బీఆర్ఎస్, బీజేపీ ఒకే తాను ముక్కలని, ఆ రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను నిలవరించడానికి కుట్ర చేస్తున్నాయని పీసీసీ అధ్యక్షుడు విమర్శించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా చేయాలని మోడీ, కేసీఆర్ చేసిన ప్రయత్నాలను ఆ రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని.. తెలంగాణలోనూ అదే జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'తెలంగాణలో బీజేపీది మూడో స్థానమే అని వాళ్ల జాతీయ నాయకులే చెబుతున్నారు. గట్టి నాయకులు 40మంది లేకుండా ఎలా గెలుస్తామని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్‌ను గెలవకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. బీజేపీ, బీఆరెస్ ఒక్కటే... కేసీఆర్, మోడీ అవిభక్త కవలలు. కర్ణాటకలో ఇదేవిధంగా బీజేపీ, బీఆర్ఎస్ నాటకమాడి జేడీఎస్ గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం రాకుండా అడ్డుకోవాలని చూశారు. కానీ అక్కడి ప్రజలు తిరస్కరించారు. అక్కడ బీజేపీ పోషించిన పాత్రను ఇక్కడ బీఆర్ఎస్, జేడీఎస్ పాత్రను బీజేపీ పోషిస్తుంది. ఇప్పటికైనా ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. బీఆర్ఎస్ ఓడించేది కాంగ్రెస్ పార్టీ మాత్రేమే ' అని రేవంత్ రెడ్డి అన్నారు.

కేసీఆర్ వ్యతిరేకంగా పునరేకీకరణ జరగాలి..

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ''కొందరు ఆవేశంలో బీజేపీలో చేరారు.. ఆ తరువాత అసలు సంగతి తెలుసుకున్నారు. బీజేపీ అసలు రంగు బయటపడింది. బీఆర్ఎస్‌ను ఓడించడం కాంగ్రెస్‌తోనే సాధ్యం. కేసీఆర్ వ్యతిరేకంగా పునరేకీకరణ జరగాలని అందుకే చెప్పా.. ఇప్పటికైనా భ్రమలు వీడి బీజేపీలో కొనసాగుతూ ఉక్కిరి బిక్కిరవుతున్న నేతలు కలిసి రావాలి. ఆలోచన చేసి మంచి ముహూర్తంలో మంచి నిర్ణయం తీసు కోండి'' అని రేవంత్ వ్యాఖ్యానిం చారు. ఏ విషయంలో ప్రజలకు నమ్మకం కలిగిం చారని మంత్రి హరీష్ తమ పాలనను సమర్థించుకుంటారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ''దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకా..? టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేసినందుకా..?? 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయ నందుకా..? పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయ నందుకా..?'' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నిం చారు. అన్ని మంచిగా చేస్తే సెక్యూరిటీ లేకుండా హరీష్, కేటీఆర్ ఓయూకు వెళ్లి నిరుద్యోగులతో చర్చించాలి. క్షేమంగా తిరిగివస్తే వాళ్లు చెప్పింది నిజమని ఒప్పుకుంటామన్నారు.

జూన్ 22 నుంచి ఆషాఢ బోనాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జూన్ 22నుంచి ఆషాఢమాస బోనాల జాతర ప్రారంభం అవుతుందని రాష్ట్ర పశుసంవర్థ కశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. శుక్రవారం బేగంపేటలోని హరిత ప్లాజాలో బోనాల ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. మంత్రులు ఉంద్రకరణ్ రెడ్డి,మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతికుమారి, మేయర్ విజయ లక్ష్మీ, డీజీపీ అంజనీకుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని బోనాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ 22 జూన్‌న గోల్కొండలో ఆషాడ బోనాలు ప్రారంభం అవుతాయని ప్రకటించారు. 9జూలైన సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, 10న రంగం ఉంటుందని తెలిపారు. 16న పాతబస్తీ బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల ఆధ్వర్యంలో ఊరేగింపు జరగనుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు. మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా బోనాలఉత్సవాలు జరుగుతున్నాయనీ, ఈ సంవత్సరం బోనాల ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్లు కేటాయించిందని తలసాని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్

- నిత్యం ప్రజల్లో ఉండేలా బీజేపీ యాక్షన్ ప్లాన్
- ప్రధాని మోడీ 9ఏళ్ల పాలన పూర్తయిన సందర్భంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగసభలు
- క్షేత్రస్థాయిలో బూత్, శక్తి కేంద్రాల సమ్మేళనాలు
- మిషన్-90 లక్ష్యంగా బీజేపీ నయా స్కెచ్

ఫైల్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణలో ఎలాగైనా అధికారాన్ని సాధించాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ అందుకు సన్నద్ధమవుతోంది. ఓ వైపు ప్రధాని మోడీ 9ఏళ్ల పాలన ముగిసిన సందర్భంగా నియో జకవర్గ కేంద్రాల్లో బహిరంగసభలు నిర్వహిస్తూనే క్షేత్రస్థాయిలో బూత్, శక్తి కేంద్రాల సమ్మేళనాలను నిర్వహించాలని నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేంత వరకు ఏదో ఒక కార్యక్రమంతో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై ఉద్యమించాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ముందుగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బహిరంగసభలు నిర్వహించేలా ప్లాన్ చేసింది. ఈ సభలకు జాతీయ నేతలు హాజరవుతారని బీజేపీ ముఖ్యనేతలు తెలిపారు. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా జన్ సంపర్క్ అభియాన్ పేరుతో ఈ బహిరంగసభలను అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే మోడీ పాలన 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగానే బహిరంగ సభలు నిర్వహిస